442) లలిత

ప॥ ఇది యరుదను నొక డిది యరుదని చెప్ప। యిది యరుదని విను నెవ్వడూ నెఱుగడు॥

చ॥ పుట్టినవానికినెల్లా భువి మరణము నిత్య-। మట్టే చచ్చినవారి కవ్వలజననము।
పుట్టిననాడై తేను పొడగానరాదు మేను। కొట్టగొన గానరాడు కొన్నాళ్ళేగాని॥

చ॥ జీవుడు నిత్యు డేమిటా జెరుపగరానివాడు। యీవివేకము దెలిసి యేజాతివారైనా।
దైవికమే నమ్మి తమధర్మముల బాయరాదు। సావధాన మిదియే సంసారయోగము।

చ॥ చిత్తమా నీలోపలను శ్రీవేంకటేశ్వరుడు। పొత్తున గూడున్నవాడు పొదిగి పాయకు నీవు।